# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

SV6 NEWS
సమగ్ర సమాచార వారధి

సంపుటి : 11 సంచిక -116 బుధవారం 16-10-2024 పేజీలు -8 వెల.రూ 3


# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు



- రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు
- దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం
- రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్
- రుణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,

పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ

-మిగతా 3 లో




# ఆత్మనిర్భర్’లో భాగంగా.. డేటా సెంటర్లు

- దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది
- టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ

న్యూఢిల్లీ

నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర

-మిగతా 3 లో



# గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

- పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్

గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ

-మిగతా 3 లో



# మెస్‌చార్జీల పెంపుపై కసరత్తు పూర్తి చేయండి

- గురుకులాల్లో నాణ్యమైన విద్య అందించాలి
- కార్యదర్శులు బాధ్యత వహించి సందర్శించాలి
- అద్దె భవనాల కిరాయి వెంటనే చెల్లించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

హైదరాబాద్

ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

-మిగతా 3 లో





## ప్రముఖ డిజిటల్ పత్రిక రిపోర్టర్

# రాచకాల్వ కబ్జా బాగోతం..!

- ఫోర్జరీ, నకిలీ డాక్యూమెంట్లతో ఇంటి నిర్మాణం
- రాచకాల్వను కబ్జా చేస్తున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులు
- హైడ్రా అధికారులే చర్యలు తీసుకోవాలా..?
- ఇతర శాఖల అధికారులకు పట్టదా..?

సర్కారు భూములు, చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమణకు గురైనా, ఎవరైనా కబ్జా చేసినా ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా ఉండి ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన ఓ ప్రముఖ డిజిటల్ పత్రిక విలేకరి తానే కబ్జాదారుడి అవతారమెత్తాడు. 30 ఫీట్ల వెడెల్పుతో ఉండే రాచకాల్వను కబ్జా చేశాడు. ఫోర్జరీ, నకిలీ నోటరీ పత్రాలు తయారు చేసి కాలువపైనే ఇంటిని నిర్మాంచాడు. ఓ పక్క ప్రభుత్వం సర్కారు భూములు, చెరువులు, కుంటలు, నాలాలు, పార్క్ స్థలాలను రక్షించేందుకు హైడ్రాను ఏర్పాటు చేసి కూల్చివేతలు చేపడుతోంది. ఇప్పటికే సదురు డిజిటల్ పత్రిక చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అనేక కథనాలు ప్రచురించి వెలుగులోకి తెస్తుంది. కానీ అదే పత్రికలో ఎల్బీనగర్ ఇంచార్జ్‌గా పని చేస్తున్న రిపోర్టర్ రాచకాల్వను కబ్జా చేసి ఫోర్జరీ, నకిలీ సంతకాలతో ఇంటిని నిర్మించడం పలువురిని విస్మయానికి గురి చేస్తుంది. మరి ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

2 లో



# వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ

- అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక బాధ్యత ఖర్గేకు
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడి

ఢిల్లీ:

కేరళలో ఒక లోక్‌సభ, రెండు అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ బరిలో దిగుతున్నట్టు ఆ పార్టీ అధికారికంగా ప్రకటించింది. పాలక్కడ్, చెలక్కార (ఎస్సీ) అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులుగా రాహుల్ మమ్‌కూటథిల్, రమ్య హరిదాస్ పేర్లను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎంపిక చేశారు.

-మిగతా 3 లో

# రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

- ఇందుకోసం కేంద్రంతో కలసి పనిచేస్తాం
- రాజ్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం రేవంత్



వికారాబాద్,

రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్

-మిగతా 3 లో

# విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారు

- అద్దెలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులకు చెల్లింపుల్లేవు
- రోడ్డెక్కిన విద్యార్థుల సమస్యలు సీఎంకు పట్టడంలేదు: కేటీఆర్



హైదరాబాద్

రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం

-మిగతా 3 లో

# లండన్‌లో తొలిసారిగా దసరా అలయ్ బలయ్

-అలయ్ బలయ్- ఉత్సాహంగా వేడుకలు
- హాజరైన ప్రముఖులు



-హైదరాబాద్
హైదరాబాద్ తర్వాత ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా విదేశీ గడ్డపై అలయ్ బలయ్ సంస్కృతికి నాంది పలికారు. కుల,మతాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపై తీసుకురావడమే లక్ష్యంగా యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లండన్‌లో దసరా అనంతరం అలరుబలరు ఉత్సవాలు నిర్వహించారు. తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరిని ఇందులో భాగస్వాములను చేశారు. ఈ కార్యక్రమానికి యూకే నలుమూలల నుంచి వచ్చిన మిత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలకు చెందిన ప్రముఖులు, డాక్టర్లు, ఇంజినీర్లు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నట్టు కార్యక్రమ నిర్వాహకులు సికా చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలరు బలరును ప్రతి సంవత్సరమూ నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. తెలంగాణ వంటకాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని లండన్ సౌత్‌హాల్ మాజీ పార్లమెంటు సభ్యులు వీరేంద్ర శర్మ ప్రారంభించారు. యూకేలో తటస్థ వేదిక ఏర్పాటు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా లండన్‌లో ఉంటూ కూడా ఎంతో మంది మిత్రులను కలుసుకునే అవకాశాలు లేకుండాపోయాయని అభిప్రాయపడ్డారు. ఇప్పుడీ వేదిక ద్వారా కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎలాంటి జెండా, అజెండా ఈ కార్యక్రమానికి లేదనీ, ఇది కేవలం స్నేహపూర్వక కలయికేనని వ్యాఖ్యానించారు. జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకుని అందరూ దసరా ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని చంద్రశేఖర్ చెప్పారు.

# నేడు జమ్మూకాశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం

- సీపీఐ(ఎం) నేత ప్రకాశ్‌కరత్‌తో
- సహా వివిధ పార్టీల నేతలు హాజరు



న్యూఢిల్లీ బ్యూరో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో మొదటగా ఎన్నికైన ప్రభుత్వం నేడు కొలువుదీరనుంది. ఈ రాష్ట్ర పదో సీఎంగా, విభజిత జమ్మూకాశ్మీర్ మొదటి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం ఉదయం 11:30 గంటలకు శ్రీనగర్‌లోని ఎస్‌కె ఇంటర్నేషనల్ సెంటర్ (ఎస్‌కెఐసీసీ) లో జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఒమర్ అబ్దుల్లాతో పాటు మంత్రులుగా తొమ్మిది మంది ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎస్‌కెఐసీసీని పూలతో అలంకరించడంతో పాటు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రా, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జీఎన్ మాలిక్, ఆప్ జాతీయ కార్యదర్శి పంకజ్ కుమార్ గుప్తా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పయారే లాల్ శర్మ, సతీష్ శర్మ, మహ్మద్ అక్రమ్, రామేశ్వర్ సింగ్, ముజాఫర్ ఇక్బాల్ ఖాన్ మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) సమన్వయ కర్త ప్రకాశ్‌కరత్, ఎస్‌పి అధినేత అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్‌సీసీ ఎంపీ సుప్రియా సూలే, శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌తో పాటు వివిధ పార్టీల నేతలు హాజరు కానున్నారు. ఆయా పార్టీల నేతలు ఇప్పటికే శ్రీనగర్ చేరుకున్నారు. జమ్మూ కాశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హౌదా కల్పించాలని సమాజ్‌వాదీ పార్టీ

# బీజేపీకి సరితా ఫోగట్ గుడ్‌బై

- ఆప్‌లో చేరిక

న్యూఢిల్లీ: రాజధానిలో బీజేపీకి ఎదురు దెబ్బ తగిలింది. రెండు వారాల క్రితమే బీజేపీలో చేరిన మాల్వియా నగర్ వార్డ్ కౌన్సిలర్ సరితా ఫోగట్ పార్టీకి గుడ్‌బై చెప్పి తిరిగి ఆప్‌లో చేరారు. స్టాండింగ్ కమిటీ సభ్యుడిని ఎన్నుకునేందుకు సెప్టెంబర్ చివరి వారంలో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశమైంది. దీనికి ఒక రోజు ముందు సరితా ఫోగట్, మరో ఇద్దరు కౌన్సిలర్లు అమ్‌ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కార్పొరేషన్‌లో ఆప్ మెజారిటీ కోల్పోయింది. కాగా సరితా ఫోగట్‌ను మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పార్టీలోకి ఆహ్వానించారు. అరవింద్ కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకు సరిత కృషి చేస్తారని చెప్పారు.

# ఎన్నికల్లో ఉచిత హామీలపై సుప్రీం నోటీసులు

-స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, ఈసీలకు ఆదేశాలు

న్యూఢిల్లీ:
ఎన్నికల ప్రచారాల్లో రాజకీయ పార్టీలు చేసే ఉచిత వాగ్దానాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్(ఈసీ)ను కోరింది. బెంగళూరుకు చెందిన శశాంక్ జె శ్రీధర దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జస్టిస్ జె.బి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపిపై చర్యలు తీసుకున్నది. శశాంక్ పిటిషన్‌ను అడ్వొకేట్ శ్రీనివాసన్ కోర్టుకు సమర్పించారు. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా నిరోధించేలా ఈసీ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.



అనియంత్రిత ఉచిత హామీలు ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడేలా చేస్తాయనీ, ఓట్లు పొందిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి ఎలాంటి యంత్రాంగమూ లేదని తెలిపింది. ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పలు కేసులతో కలిపి దీనిని విచారించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. తక్షణ విచారణ జరపాలన్న సీనియర్ అడ్వొకేట్ విజరు హన్సారియా, పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగెంట్ అశ్వినీ ఉపాధ్యాయుల అభ్యర్థన తర్వాత కోర్టు పై విధంగా స్పందించింది. ఉచిత వాగ్దానాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయనీ, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించే ప్రజాకర్షక చర్యలపై పూర్తిగా నిషేధం విధించాలని ఉపాధ్యారు తన పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ పద్ధతిని అరికట్టడానికి చర్యలను తీసుకోవాలని ఈసీని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చే అహేతుకమైన ఉచిత హామీలు ఓటర్లను ప్రభావితం చేస్తాయనీ, దీంతో ఎన్నికల ప్రక్రియ సమగ్రత దెబ్బ తింటుందని వివరించారు.

# ప్రజలకు సేవ చేయరా?

హైదరాబాద్
డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ క్యాట్‌లో పిటిషన్లు వేసిన ఐఏఎస్‌లకు చుక్కెదురైంది. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని స్పష్టం చేస్తూ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్(క్యాట్) స్పష్టం చేసింది. ఈనెల తొమ్మిదిన కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దుచేయాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఏ. వాణిప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి. సృజనకు అక్కడ ఊరట లభించలేదు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు.. అలాంటి చొటుకు వెళ్లి వారికి సేవచేయాలని మీకు లేదా ? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం మార్గదర్శకాల్లో ఉందా ?' అని క్యాట్ ఐఏఎస్‌లను ప్రశ్నించింది. ఏక సభ్య కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫారసుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీచేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, వాణిప్రసాద్, ఆమ్రపాలి, రొనాల్డ్‌రాస్ తదితరులు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. అలాగే ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే




కొనసాగించేలా ఉత్తర్వులు జారీచేయాలనీ, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దుచేయాలని ఐఏఎస్‌లు తమ పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దుచేయడంతోపాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని క్యాట్‌ను కోరారు. వాదనల అనంతరం డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్, ప్రతివాదులైన కేంద్రం, డీవోపీటీలకు నోటీసులు ఇచ్చింది. నవంబరు ఐదులోపు కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేస్తూ ఐఏఎస్‌లకు ఆదేశాలు జారీ చేసింది.


# ప్రముఖ డిజిటల్ పత్రిక రిపోర్టర్


## రాచకాల్వ కబ్జా బాగోతం..!

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండల అన్మగల్ హయత్‌నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 205/అ లో లక్ష్మీ ప్రియకాలనీ వెంచర్ ఉంది. ఇందులోనే రాచకాల్వ ఉంది. ఇంజాపూర్ చెరువు అలుగు పారి రాచకాల్వ ద్వారానే హయత్‌నగర్‌లోని బాతుల చెరువులోకి వరదనీళ్లు వచ్చి చేరేవి. ఈ రాచకాల్వ వందల ఎకరాలకు పంటపొలాలకు సాగునీరు అందించేది. అలాంటి రాచకాల్వ ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల అవినీతి, అలసత్వంతో ఆక్రమణకు గురవుతోంది. దీంతో ఇంజాపూర్ చెరువు నిండితే వర్షపు నీరు అంతా రోడ్లపైకి వచ్చి చేరి కాలనీలు నీటమునుగుతున్నాయి. అక్కడక్కడ రాచకాల్వ అనావాళ్లు ఉన్నా.. చాలా వరకు కబ్జాకు గురైంది. రాచకాల్వను కాపాడాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

**యదేచ్ఛగా రాచకాల్వ కబ్జా..**
ఓ ప్రముఖ డిజిటల్ దినపత్రిక ఎల్బీనగర్ ఇంచార్జ్‌గా పని చేస్తున్న రిపోర్టర్ సీహెచ్ జంగయ్య అలియాస్ జగన్ రాచకాల్వను చెరబట్టాడు. అంతటితో ఆగకుండా తన భార్య అంజమ్మ పేరుమీద ఫోర్జరీ, నకిలీ డాక్యూమెంట్లు సృష్టించి ఇంటిని నిర్మించాడు. రవిశంకర్, బొంగు ఇస్తారి అనే వ్యక్తులను బెదిరించి వారి ఆధార్‌కార్డులను ఆధారంగా ప్లాట్ నెంబర్ 31/ఎ సౌత్ పార్ట్‌గా చేసి ఫోర్జరీ, నకిలీ నోటరీ అగ్రిమెంట్ పత్రాలను తయారు చేశాడు. రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్లుగానీ, ఇంటి నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకున్నా రాచకాల్వను కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఇతగాడి కబ్జాలను







అడ్డుకున్నందుకు గత ఏడాది లక్ష్మీప్రియ కాలనీ వాసులపై కేసులు కూడా నమోదు చేయించాడు. తరువాత తాను రోడ్డు (రాచకాల్వ) ను ఆక్రమించి అన్మగల్ హయత్‌నగర్ సర్వేనంబర్ 205/అ ప్లాటు నెంబర్ 31/ఎ సౌత్ పార్ట్‌గా చూపి ఫోర్జరీ సంతకాలు కబ్జా చేసినట్లు ఒప్పుకుంటూ లక్ష్మీప్రియ కాలనీ వాసులకు 20-06-2023 న తానే స్వయంగా రాసి ఇచ్చాడు. మరి ఇంత తతంగం జరిగినా ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.

**రాచకాల్వను పునరుద్ధరిస్తాం...**
రాచకాల్వపై పూర్తి స్థాయిలో ఇరిగేషన్, రెవెన్యూ జాయింట్ రిపోర్ట్ తయారు చేసి చర్యలు తీసుకుంటాం. రాచకాల్వను పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తాం. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, నానాలు, పార్క్ స్థలాలు కబ్జా చేసే వారిపై చట్టపరమైన కఠినశిక్షలు పడేలా క్రియినల్ కేసులు నమోదు చేస్తాం. పూర్తి స్థాయి నివేదికను రూపొందించి హైడ్రా అధికారులకు అందజేస్తాం.
జానకీ, తహసీల్థార్, హయత్‌నగర్

# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

(మొదటి తరువాయి)

పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారు

(మొదటి తరువాయి)

ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గురుకుల భవనాలకు అద్దె, కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వని సర్కారు మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీలను నిరవధికంగా మూసేయడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు మంత్రి లేరనీ, వారి సమస్యలను వినే ఓపిక సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించేది లేదని హెచ్చరించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గురుకులాలను, ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రయివేటు కాలేజీలకు బకాయిలు చెల్లించకుండా అవి మూసేసే పరిస్థితిని రేవంత్ సర్కార్ తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీ యాజమాన్యాలు ముందే హెచ్చరించినా ప్రభుత్వం తోలుమందంగా వ్యవహరించిందని కేటీఆర్ మండిపడ్డారు. పేరుకుపోయిన బకాయిల కారణంగా చదువులు పూర్తి చేసిన విద్యార్థులు కాలేజీ





యాజమాన్యాల నుంచి సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు రోడ్లపై ధర్నాలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మూసీ సుందరీకరణ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం వద్ద పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు కొనసాగించేందుకు అయ్యే డబ్బు లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో అంతకు ముందు ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 2 వేల కోట్ల ఫీజు బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సర్కారుకు పాలనానుభవం లేదనీ, పేద ప్రజల బాధలు తెలియవని విమర్శించారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించకుంటే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా విద్యార్థులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## మెస్‌చార్జీల పెంపుపై
# కసరత్తు పూర్తి చేయండి

(మొదటి తరువాయి)

అన్నారు. మంగళవారం గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ బోధన జరుగుతున్న తీరుపై నిపుణులతో పర్యవేక్షణ జరిపించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని కోరారు. విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని వివరించారు. అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ (టీఎల్ఎం) వినియోగం పెంచాలనీ, కంప్యూటర్లు, సైన్స్ ఇతర ల్యాబ్‌ల వినియోగాన్ని విస్తృతం



చేయాలని కోరారు. గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించాలనీ, ప్రతిరోజూ ఒక పాఠశాలను సందర్శించాలని సూచించారు. వెళ్లామా, వచ్చామా అన్న పద్ధతిలో కాకుండా సగం పూట అక్కడే ఉండి అన్ని రకాల విషయాలను సమీక్షించాలని ఆదేశించారు. నెలాఖరులోగా కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు, ఏ ఏ అంశాలను గమనించారు, ఏ చర్యలు చేపట్టారు అనే విషయాలపై నివేదిక ఇవ్వాలని కోరారు.

# ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

(మొదటి తరువాయి)

మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు.

# గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

(మొదటి తరువాయి)

పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్‌సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

# వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ

(మొదటి తరువాయి)

ఈ విషయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడిం చారు. కాంగ్రెస్ తాజా నిర్ణయంతో ప్రియాంకా గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగుతున్నట్లైంది. లోక్‌సభ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి గెలిచిన రాహుల్.. కీలకమైన ఉత్తర్ ప్రదేశ్‌లోని రారుబరేలీలోనే కొనసాగాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో కేరళలోని వయనాడ్‌ను వదులుకోవడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఇక్కడి నుంచి ప్రియాంకా గాంధీని పోటీ చేయించాలని ఖర్గే నివాసంలో జులైలో జరిగిన సమావేశంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. వయనాడ్ నుంచి ప్రియాంక ఎన్నికైతే తొలిసారిగా ఆమె పార్లమెంటులో అడుగుపెడతారు. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 15 రాష్ట్రాల్లో రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలకు ఈసీ మంగళవారం షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కేరళకు సంబంధించి తమ అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ లోక్‌సభ సీటుతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న పోలింగ్ జరగనుంది.

# రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

(మొదటి తరువాయి)


రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌కు సిఎం రేవంత్ ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం నుంచి చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్ తో అనర్థాలు జరుగుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి . రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్దాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధించిన అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్దాలు చెబుతున్నారని సీఎం రేవంత్ విమర్శించారు.

## సంపాదకీయం

# సమిష్టి నిర్ణయాలకు మోడీ పాతర

మరోమారు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మొన్నటి హర్యానా, కాశ్మీర్ ఎన్నికల్లో మాత్రం బిజెపి హర్యానాలో అధికారం నిలబెట్టుకుంది. ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు రాబోతున్నాయి. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. ఇదే క్రమంలో జమిలి ఎన్నికలపై ప్రధాని మోడీ పట్టుదలగా ఉన్నారు. ఇలా వరుస ఎన్నికలు నిజంగానే దేశానికి మంచిది కాదు. దేశ ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వరుస ఎన్నికలు కేవలం రాజకీయ పార్టీలకు లబ్ది చేకూరుస్తున్నాయే తప్ప ప్రజలకు కాదు. దీనిపై ఆలోచన చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందే. ఇకపోతే ప్రధాన నిర్ణయాలన్నీ ఏకపక్షంగా తీసుకోవడం సరికాదు. మిత్రపక్షాలతో పాటు, అఖిలపక్షంలో కూడా చర్చించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. ఇలా ఓ మంచి సంప్రదాయానికి మోడీ శ్రీకారం చుట్టాలి. విపక్షాల అభిప్రాయాలు కూడా స్వీకరించాలి. దేశ ఆర్థికపరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ధరలు విపరీతంగా పెరుగుతు న్నాయి. ప్రజలు బతకలేని దుర్భర పరిస్థితులు తరుముకు వస్తున్నాయి. అయినా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరగడం ఘనతగా చాటుకుంటున్నారు. ఇకపోతే ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుంటు న్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించు కోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి సమస్యలపై ఆర్థిక నిపుణులు, విపక్షాలతో చర్చించాలి. దేశం కోసం సమిష్టి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. త్వరలోనే మరిన్ని ఎన్ని కలు రాబోతున్నాయి. ఈ క్రమంలో ప్రజలను బోల్తా కొట్టించే మాటలు తప్ప పటిష్టమైన అభివృద్ధి చర్యలు కానరావడం లేదు. పదేపదే కాంగ్రెస్‌ను ఇంకా విమర్శించడం ద్వారా మోడీ తన అసమర్థతను బయట పెట్టుకుంటున్నారు. జిఎస్టీ వాతలు వద్దు బాబోయ్ అంటున్నా మోడీ చెవికెక్కడం లేదు. జిఎస్టీ సామాన్యుల కు మరణశాసనంగా మారింది. దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే సామాన్యులు బతికి బట్టకట్టడం దుర్లభంగా మారనుంది. పెరుగుతున్న ధరలకు తోడు జిఎస్టీ భారాం అంతాఇంతా కాదు. బిజెపిని ప్రజలు నమ్మనంతగా ఇప్పుడు దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఆయన పదేళ్ల కాలంలో కార్పోరేట్ కంపెనీలు మరింత బలపడుతున్నాయి. పదేళ్ల క్రితం బిజెపి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయనుకున్న దశలో ..బిజెపి అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం మరింతగా చుట్టుముట్టాయి. పదేళ్ల క్రితం అన్ని వస్తువుల ధరలు పోల్చి చూస్తే మనం ఎంతగా పెరిగాయో అర్థం చేసుకోవచ్చు. ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేకుండా పోతోంది. ఇకపోతే బలముందన్న ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. మొన్నటి ఎన్నికల్లో కొద్దిమేర ప్రజలు హెచ్చరికలు చేసినా..మోడీ తిరిగి ప్రధాని కావడంతో పాతపద్ధతిలోనే ముందుకు సాగుతున్నారు. విపక్షాల వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్ల నడుచుకున్న తీరుగానే ఇప్పుడు తన పాలనా ధోరణిని కొనసాగిస్తున్నారు. సొంత పార్టీలోనూ మోడీని ఎదరించేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.అయితే తనకు తిరుగు లేదన్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు అవకాశం వచ్చిన సమయంలో తడాఖా చూపుతారు. అప్పుడు నష్టపోయేది మాత్రం బిజెపియే. రానున్న ఎన్నికల్లో తాయిలాలు ప్రకటించే బదులు ప్రజలు ఏ రకంగా ఇబ్బందులు పడుతున్నారో గుర్తించి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. లేకుంటే నడిస్తే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడ కుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఇక భారతదేశ చరిత్రలో రాజకీయ స్థానం ఉండకపోవచ్చు. అంతిమంగా బిజెపిని నమ్మడం అన్నది ఇక భ్రమ కాగలదు. ఇక దిక్కు లేక మళ్లీ ప్రజలు కాంగ్రెస్‌నో లేదా ఇతర మిత్రపక్షాల కూటమికో అధికారం అప్పగిస్తారు. పప్పుముద్దగా రాహుల్‌ను అభివర్ణించినా...భారత్ జోడో యాత్రతో ప్రజల్లో కదలిక తెచ్చారు. అనూహ్యంగా ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌ను తీసుకుని రాగలిగారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కూర్చున్నారు. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం కన్నా ప్రజలను గుర్తించి, వారి సమస్యలను ఆకళింపు చేసుకుని పనిచేయడం నేర్చుకోవాలి. ఇకపోతే ఇప్పుడు మోడీని వ్యతిరేకించే పార్టీల్లో ఐక్యత వస్తోంది. ఇది కాంగ్రెస్‌కు వరం కానుంది. వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాల నేతలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాధి నేతలకు ప్రాధాన్యం దక్కడం లేదు. చంద్రబాబుకు కొద్దో గొప్పో అవకాశం ఇప్పుడు వస్తోంది. గతంలో ఇలాంటి అవకాశం ఎలాగూ లేదు. కూటమినుంచి పార్టీలు తప్పుకుంటే బీజేపీ ఏకాకి కాక తప్పదు. కూలి పోవడానికి కూడా సమయం పట్టదు. అయితే బిజెపిలో నిర్ణయాలు తీసుకుంటున్న మోడీ, అమిత్‌షాలు దీనిని గుర్తించి పాలనా వ్యవహారాల్లో మార్పులకు సిద్దపడాలి.ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి నుంచి బయటపడాలి. ఎన్‌డిఎ పక్షాలకు విలువ ఇవ్వడం నేర్చుకోవాలి. మోదీ వైఖరి అంటే ఇష్టపడని ఎంపీలు, మంత్రులు బీజేపీలో ఉన్నప్పటికీ వారు ప్రభుత్వాన్ని పడగొట్టుకోవాలని అనుకోవడం లేదు. బీజేపీ సంకీర్ణధర్మాన్ని పాటించి, సమిష్టి నిర్ణయాలకు పెద్దపీట వేయాలి. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న జిఎస్టీ, ధరల వంటి సమస్యలను ఎన్‌డిఎ పక్షాలతో చర్చించాలి. అప్పుడే ప్రజలకు మేలు జరగగలదు.

# రతన్ టాటాను ఆదర్శంగా తీసుకోవాలి



ఏడవ శతాబ్దంలో ఇరాన్ జోరాస్ట్రియన్లపై అరబ్‌దేశాలు దండయాత్రలు చేసిన దరిమిలా భారత ఉపఖండానికి వలస వచ్చిన బాధిత కుటుంబాల వారే టాటాల పూర్వీకులు. టాటాల వ్యాపార ఎదుగుదల పరంపరలో జంషెడ్‌జి టాటా, జేఆర్‌డి టాటా, రతన్ టాటాలు ప్రముఖులుగా చరిత్రలో నిలిచిపోయారు. 1904 సంవత్సరంలో జంషెడ్‌జి టాటా బిహార్‌లోని జంషెడ్‌పూర్‌లో భారత ఉపఖండంలోనే మొట్టమొదటి స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభించారు. కాలక్రమంగా టాటాలు గుండు సూది నుండి విమానం వరకు ఉప్పు నుండి అనేక వినియోగ వస్తువుల తయారీ పరిశ్రమలను స్థాపించి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ పారిశ్రామిక వ్యాపార రంగంలో అగ్రగామిగా నిలిచారు. అనుదినం టాటా వస్తువులను ఉపయోగించకుండా ఒక్క కుటుంబం కూడా ఉండకపోవచ్చు. ఉత్పత్తి, వ్యాపార పెట్టుబడులు ఇతోధికంగా పెట్టినప్పటికీ టాటాలు సామాజిక సేవాదృక్పథం కలిగినవారని దేశంలో సాధారణ ప్రజలు కూడా గుర్తిస్తారు. జాతిపిత మహాత్మాగాంధీ ఒక సందర్భంలో ఈ దేశ పెట్టుబడిదారులలో అనేకమంది టాటాల వంటివారే కావాలని ఆకాంక్షించాడు. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విచ్చలవిడిగా అమలు జరుగుతున్న ప్రస్తుత కాలంలో పెట్టుబడిదారులు, అవినీతిపరులైన ఉన్నతాధికారులు, దోపిడిచేసే రాజకీయ నాయకులు కుమ్మక్కై, తమ పరస్పర ప్రయోజనాల కోసం రాజకీయాలను వ్యాపారపెట్టుబడులను సమ్మిళితం చేసి అక్రమార్జనలకు ఎగబడుతున్న రోజులివి. మనదేశంలో క్రోనీ క్యాపిటలిజం అతివేగంగా విస్తరిస్తున్న పరిస్థితులలో టాటా సంస్థల వ్యాపారాలు అందులో భాగస్వామ్యం ఆశించకపోవడం ఒక గొప్ప విశేషం. ఈ నెల తొమ్మిదవ తారీకు తుది శ్వాస విడిచిన రతన్ టాటా ఒక విశిష్టమైన సామాజిక స్పృహ కలిగిన వ్యాపారవేత్త అని సాధారణ ప్రజలు కూడా కొనియాడుతున్నారు. ఆయన లేని లోటును తీర్చలేమని అనేకమంది జాతీయ అంతర్జాతీయ ఉన్నతశ్రేణి మహనీయులు ఆందోళన వెలిబుచ్చారు. రతన్ టాటా ఒక గొప్ప మానవతావాది. సామాజిక సంక్షేమం కోసం నిత్యం తపించిన పెట్టుబడి వ్యాపారవేత్త. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న సందర్భంగా అనేక ప్రైవేట్ వైద్య ఆరోగ్య సంస్థలు ప్రజలను పీల్చి పిప్పిచేసిన ఉదంతాలు ఎన్నెన్నో. కానీ రతన్ టాటా తన కంపెనీల లాభాల నుండి 1500 కోట్ల రూపాయలు భారత ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారు. అనేక ఆరోగ్య వైద్య సంస్థలు, గ్రామీణ అభివృద్ధి, విద్యాసంస్థలు, పరిశోధన సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు నెలకొల్పి దేశ ప్రజల కోసం తన వంతు బాధ్యతను నిర్వహించారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉన్నత విద్య కొరకై పెద్ద మొత్తంలో ఉపకార వేతనాలు ఇస్తున్నారు. తన సంపాదన కంటే ప్రజల సంక్షేమం ముఖ్యమని భావించిన మానవతావాది రతన్ టాటా. అమెరికాలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లభించినప్పటికీ అంగీకరించక, దేశ అభివృద్ధిలో తనవంతు కృషి చేయాలని అనేక ఉత్పత్తి వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసిన గొప్ప జాతీయవాది. ఎంతో సంపదకు వారసుడైనప్పటికీ సాధారణ జీవితానికి ప్రాధాన్యతనిచ్చిన నిరాడంబర వ్యక్తిత్వం రతన్ టాటాది. ధరల పెరుగుదల, నిరుద్యోగిత, ఆర్థిక అసమానతలు ఉన్న పరిస్థితులలో ప్రస్తుత ఆధునిక అత్యున్నతస్థాయి పెట్టుబడిదారులు లాభాల వరదల్లో జలకాలాడుతున్నారు కానీ, తమ లక్షల కోట్ల రూపాయల లాభాల్లో పేద ప్రజల యోగక్షేమాలకు, విద్య వైద్య సౌకర్యాలకు తమ వంతుగా కొంత ఇవ్వడానికి, కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ముందుకు రావలసిన సందర్భం ఇది. తెలంగాణ రాష్ట్రంలో కూడా గత పది సంవత్సరాలలో అనేకమంది కార్పొరేట్ దిగ్గజాలుగా ఎదిగిన ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమం, ఆ తర్వాత పది సంవత్సరాల విధ్వంసపు పరిపాలనలో భాగంగా మన రాష్ట్రంలో ప్రభుత్వ విద్య, వైద్య రంగాలు దయనీయమైన స్థితిలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉంది. ఈ రెండు రంగాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర సంపన్న వర్గాలు ప్రభుత్వానికి చేయూతనిచ్చి రతన్ టాటా నుంచి స్ఫూర్తిని పొందాలి. రాష్ట్ర అభివృద్ధిలో తమ పాత్ర పోషించి ప్రజల మన్ననలు పొందడానికి కృషి చేస్తే టాటాల లాగా చరిత్రలో నిలిచిపోతారు. రతన్ టాటా దాతృత్వం, మానవతావాదం, జాతీయవాదం లాంటి లక్షణాలన్నీ పుణికిపుచ్చుకొని ఆధునిక పెట్టుబడిదారులు తమవంతు కర్తవ్యాన్ని నెరవేర్చవలసి ఉంది. గాంధీ మహాత్ముడు ఆకాంక్షించిన విధంగా ఈ దేశానికి దళారీ పెట్టుబడిదారులు కాకుండా రతన్ టాటా వంటి మానవతావాద పెట్టుబడిదారులు అవసరం.

# జి.ఎన్. సాయిబాబా హఠాన్మరణం దేశంలోని ప్రజాస్వామికవాదులందరినీ విషాదంలో ముంచెత్తింది



దాదాపు పదేళ్ల జైలు జీవితంలో, తన నిర్బంధాన్ని, దేశంలోని హక్కుల అణచివేతను నిర్విరామంగా వ్యతిరేకిస్తూ, స్వేచ్ఛ కోసం పోరాడిన సాయిబాబా, నిర్దోషిగా విడుదలైన ఏడునెలలకే, ఆ స్వేచ్ఛను కనీసంగా కూడా అనుభవించకముందే కన్నుమూయడం పెద్ద విషాదం. ఈ మరణం కేవలం ఆకస్మికమో, అనారోగ్య ఫలితమో కాదని నిస్సందేహంగా తెలిసిపోతున్నప్పుడు, ఇంతటి కర్కశత్వాన్ని, క్రూరచట్టాలను ప్రయోగించే ప్రభుత్వాల ముందు నిస్సహాయంగా, బాధితంగా మాత్రమే భారత సమాజం మిగిలిపోవడం, మానవీయత నానాటికి కొత్త పతనాలకు చేరుకోవడం అందరినీ ఆవరిస్తున్న పెను విచారం. కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ 2 ప్రభుత్వం అవసాన కాలంలోనే సాయిబాబాపై మొదలైన వేధింపులు, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీవ్రమయ్యాయి. ప్రజాస్వామిక, ఉదారవాద, వామపక్ష, పర్యావరణ వాద తదితర పౌరసమాజ శక్తులన్నిటినీ అశక్తులను చేయడం, వారి నైతిక బలాన్ని దెబ్బతీయడం, వారిని దేశవ్యతిరేక శ్రేణులుగా పరిగణించడం, వంటి ప్రణాళికను అనుసరించిన నరేంద్రమోదీ ప్రభుత్వం, వాటి అమలులో అనుసరించిన నిర్దాక్షిణ్యవైఖరికి సహజ ప్రతిక్రియగా రూపొందిన ప్రతిఘటనా ప్రతీక సాయిబాబా. మత భావోద్వేగాలతో సమాజాన్ని మైమరిపింపజేయగలిగినప్పుడు, రాజకీయ విధాన నిర్ణయాలకు ఏ నైతిక సమర్థనలూ అవసరం లేదన్న బలాదూర్ ధోరణి పాలకులలో ఏర్పడుతుంది. పదేళు_గా, పాలకశ్రేణుల్లోని రాజకీయ ప్రత్యర్థుల మీద, ప్రజా ఉద్యమాల నాయకుల మీద, కార్యకర్తల మీద అనుసరిస్తున్న నిర్బంధ విధానాలు కనీస రాజ్యాంగ ప్రాతిపదికలను కూడా ఖాతరు చేయని స్థితి చూశాము. సాయిబాబా కేసు తరువాత, బీమా కోరేగావ్ కుట్ర కేసు. అధ్యాపకుడు, అట్టడుగు వర్గాల కోసం ఆలోచించి, ఆచరించే బుద్ధిజీవి, సుదీర్ఘంగా ప్రజా ఉద్యమాల అనుభవశాలి అయిన సాయిబాబాను 'ఊపా' కింద, ఇంకా అనేక చట్టాల కింద అభియోగాలను మోపి, యావజ్జీవ శిక్ష విధింపజేసి నాగపూర్ జైల్లో నిర్బంధించారు. విచారణ కాలంలో బెయిల్ ఇవ్వలేదు. నిర్బంధ కాలంలో సరైన వైద్య సహాయం అందించలేదు. 90 శాతం వైకల్యం ఉన్న సాయిబాబాకు నేర పరిశోధన, న్యాయ పాలన రంగాలు చేసిన అన్యాయంతో పాటు, కారాగార అధికారుల నియమోల్లంఘున, నిరాదరణ వల్ల ఆరోగ్యం శిథిలమవుతూ వచ్చింది. ఆయన సహచరి వసంత నిరంతరం జైలులో సాయిబాబా స్థితిగతులను బయటి ప్రపంచానికి నివేదిస్తూ వచ్చారు. చిన్నపాటి కనీస వసతికి కూడా విజ్ఞప్తులు, సంతకాల సేకరణలు కావలసి వచ్చేది. ప్రభుత్వ విధానంలో ముఖ్యమైనది స్పందనారాహిత్యం. కోవిడ్ వచ్చినప్పుడూ, ఇతర ఆరోగ్య సమస్యల కాలంలోనూ ఆస్పత్రికి తరలించడానికి కూడా అంగీకరించని కాఠిన్యం అధికారులది. అతని నిర్బంధం విషయంలో ప్రభుత్వం పట్టింపుకు అతి దారుణమైన ఉదాహరణ, తల్లి మరణించినప్పుడు పెరోల్ అనుమతించకపోవడం, కనీసంగా వీడియో చూపులకు కూడా ఒప్పుకోకపోవడం. బిల్కిస్ బానో కేసులో దోషులను విడుదల చేయడంలో, వారికి పెరోళ్లు ఇవ్వడంలో అత్యుత్సాహం చూపిన ప్రభుత్వం, సాయిబాబా జైలు దాటకుండా చేయడానికి మాత్రం, చరిత్రలో మునుపెన్నడూ వినని ఆత్రుత చూపింది. 2022లో బొంబాయి హైకోర్టు మొదటిసారి, నేరాభియోగం సరైన పద్ధతులలో జరగలేదన్న కారణాలతో కేసును కొట్టివేసినప్పుడు, సాయిబాబాను విడుదల కాకుండా చూడడానికి రాత్రికి రాత్రి సుప్రీంకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. మరుసటి రోజు పొద్దునే కేసు వినేట్టు చేసుకోవడం, నిర్దోషిత్వ తీర్పు మీద స్టే తెచ్చుకోవడం ఆశ్చర్యకరమైన రీతిలో జరిగిపోయాయి. ఎందుకు ఆయన నిర్బంధం మీద అంతటి పట్టుదల? అప్పటికి సాయిబాబా నిర్బంధాన్ని పొడిగించగలిగారు కానీ, ప్రజల దృష్టికి ప్రభుత్వ కార్పణ్యం ప్రస్ఫుటమయింది! జైలులో స్టాన్ స్వామి మరణం, పాలకులకు ఏ తృప్తి కలిగించిందో కానీ, వ్యవస్థ క్రౌర్యం మీద ప్రజలకు ఏవగింపే కలిగించి ఉంటుంది కదా? తెలుగు విప్లవకవి వరవరరావును అనారోగ్యంలో ఎంతటి ఇబ్బంది పెట్టారు? బెయిల్‌ను కూడా ఆంక్షలతో బంధించి బొంబాయి దాటి కదలకుండా చేశారు! ప్రభుత్వాలపై ప్రజాస్వామికమైన ఒత్తిడి తేవడానికి, ప్రజలలో విమర్శనాత్మక చైతన్యం కలిగించడానికి, ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపొందించడానికి చిత్తశుద్ధితో, అంకితభావంతో జరిగే ప్రయత్నాలను దెబ్బతీయడం కోసమే కాకపోతే, ఈ నిర్బంధ విధానాలకు అర్థం ఏమిటి? ప్రజలను చైతన్యపరుస్తారన్నది మినహాయిస్తే, ఈ ప్రజాకార్యకర్తలు రాజ్యం మీద యుద్ధమో, అందుకు కుట్రనో చేస్తున్నారన్నది ఏ రకంగా వాస్తవం? నిర్దోషిగా న్యాయస్థానం అంగీకరించడానికి ముందు పదేళ్ల యాతన కొనసాగింపే సాయిబాబా మరణం. ప్రజాస్వామ్యం నాలుగు స్తంభాలూ ఈ అన్యాయంలో భాగస్వాములే. కఠినచట్టాలు, జాతీయ ఏజెన్సీలు, వినయవిధేయ న్యాయస్థానాలు, ఎంతగా నిరంకుశత్వానికి వేదికలయినా, ఆ ప్రయత్నాలన్నీ నైతికంగా నిస్సారమైనవి. దీర్ఘకాలం జైళ్లలో మగ్గినా, వారి నిర్బంధం వల్ల బంధుమిత్రులూ, సమాజమూ ఎన్ని అష్టకష్టాలు పడినా ప్రజాకార్యకర్తలే నైతికంగా బలశాలురుగా నిలబడతారనడానికి సాయిబాబా ఒక ఉదాహరణ. నిర్బంధంలో ఆయన గొప్ప కవిగా గొంతు సవరించుకున్నారు. కబీరులో తాత్వికప్రతిబింబాన్ని చూసుకున్నారు. తనతో, సమాజంతో కొత్త సంభాషణ మొదలుపెట్టారు. తీక్షణమైన చూపులు, మొహం మీద స్థిరపడిన సన్నటి నవ్వు, ఎక్కడా దైన్యం కనబడని కవళికలు, పరిమితిగాకాక, తన శరీరంలో ఒక భాగంగా ఒదిగిపోయిన వీల్ చెయిర్, సాయిబాబా మీద ఆరాధనతో కూడిన గౌరవాన్ని కలిగిస్తాయి. తీవ్రమైన హింసను, వేదనను తట్టుకోగలిన సహిష్ణత, అదే సమయంలో సడలింపు లేని వ్యక్తిత్వం, ఈ రెండూ కలిసి, ఆయనను ఒక మహాబలశాలి అయిన ప్రతీకను చేశాయి.

## రాంబాల్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



షాద్ నగర్, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు మూడవత్ రాంబల్ నాయక్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు రాంబాల్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ కు దసరా పండుగ సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో ఈ మేరకు కేటీఆర్ రాంబల్ నాయక్ ను జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి, పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కేటీఆర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సిద్దాపూర్ భూసేకరణలో జరిగిన అక్రమణాలపై విచారణ చేయండి

**- విజిలెన్స్ కమిషన్ కు ఆధారాలతో సహా పిర్యాదు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్ నగర్, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)

కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం చేసిన భూసేకరణలో జరిగిన అవకతవకలు, భూ అక్రమాణాలపై మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ యంజి గోపాల్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిద్దాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 252 (122-00 ఎకరాల), 278 (ఎకరాలు 66-29), సర్వే నెంబర్ 361 (ఎకరాలు.14-05 గుంటలు) లలో దాదాపు 230 ఎకరాల 10 గుంటల భూమిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేయడానికి



గత ప్రభుత్వంలో నిర్ణయం తీసుకుందన్నారు. అయితే మొత్తం సేకరించిన భూమిలో దాదాపు 140 ఎకరాల భూమి అసైన్ భూమి, మిగతాది భూమి ప్రభుత్వానికి చెందిందన్నారు. గత 2021 జనవరి 8 వ తేదీన పలు దినపత్రికలలో భూమి సేకరణకు సంబంధించి ఫాం - సి నోటిఫికేషన్ ను జారీ చేసి దాదాపు 250 మంది రైతుల నుంచి 240 ఎకరాల 16 గుంటల భూమిని సేకరణ చేసినట్లు ప్రకటించి భూమి పరిహారం డబ్బులను వారి ఖాతాలకు జామచేశారని గుర్తు చేశారు. అయితే సిద్దాపూర్ గ్రామానికి చెందిన అసైన్డ్ పట్టాదారులు, ఖాస్తుదారు రైతులు భూసేకరణలో జరిగిన అక్రమణాలు ఎమ్మెల్యే దృష్టికి తెస్తూ, దాదాపు 80 మంది వ్యక్తులు భూ రికార్డులలో వారి పేరు నమోదు కాకున్నా పరిహారాన్ని పొందారన్నారు. అలాగే కొంత మంది వ్యక్తులు రెవెన్యూ రికార్డులలో వారి పేరుపై నమోదైన విస్తీర్ణం కన్నా అధిక పరిహారం పొందారని తెలిపారు. ఈ విషయంపై లోతైన దర్యాప్తు చేసి భూసేకరణలో అక్రమణాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ విజిలెన్స్ కమిషనర్ ఆధారంతో సహా లేఖను సమర్పించారు.

# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

**- వ్యవసాయ శాఖ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్**

షాద్ నగర్, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ

రాజేంద్రనగర్ లో సిపిఐ జిల్లా ఆఫీసులో జిల్లా అధ్యక్షులు జే అంజయ్య అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య హాజరై మాట్లాడుతూ.. 78 సంవత్సరాల స్వతంత్ర కాలంలో ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా వ్యవసాయ కార్మికులైన అణగారిన పేదలకు భూ పంపిణీ మాత్రం జరగడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదలకు భూములు ఇస్తాం, ఇండ్లు ఇస్తాం, ఇళ్ల స్థలాలు ఇస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వస్తున్నారు తప్ప తీర పేదల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలే వ్యవసాయ కార్మికులుగా కూలీలుగా జీవిస్తున్న పరిస్థితి ఉందని, వారికి నేటికీ కూడు, గూడు, గుడ్డ, వ్యవసాయం చేసుకుని బ్రతకడానికి భూమి లేకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరి తప్ప ఇంకోటి కాదని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వాలు తలుచుకుంటే పేదలకు భూమి రావడం పెద్ద పనేమీ కాదని, బడా బాబుల చేతిలో వందలాది ఎకరాలు ఉన్నాయని ఆ భూములు





ఎవడబ్బ సొమ్మని వాళ్ల పేరు పెట్టుకున్నారని ఆయన ప్రశ్నించారు. అసైన్ మెంట్ చట్టాలు వచ్చినా చట్టం సక్రమంగా అమలు కాకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి తార్కానమని ఆయన అన్నారు. పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే మొదట భూ పంపిణీ జరగాలని, దానికోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో కూడా అనేక పోరాటాలు చేసి ఎర్రజెండా నాయకత్వన పేదలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని ఆయన తెలియజేశారు. ఎర్రజెండా ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందని, దానికోసం కార్యకర్తలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామాలలో సమస్యలు తెలుసుకుని సమస్యలపై నిత్య పోరాటాలకు సిద్ధంగా ఉండావలసిన అవసరం ఉందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా ఆరు గారంటీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 29, 30 వ తేదీలలో రాష్ట్ర సమితి సమావేశాలు శంషాబాద్ లో నిర్వహించి మొదటి రోజు రాష్ట్ర స్థాయి సెమినార్ కూడా నిర్వహించతలపెట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రబులిగం, రాజేంద్రనగర్ మండల సిపిఐ కార్యదర్శి ఎండి రియాజ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి నరసింహారెడ్డి, బికేయంయు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు శివాల లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గాలయ్య, జిల్లా సమితి సభ్యులు రాములు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహితమే బిజెపి అభిమతం

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి**



షాద్ నగర్, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)

ప్రజాహితమే బిజెపి అభిమతమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి అన్నారు. మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం ఉత్తరాశిపల్లి, ముట్పూరు గ్రామాలలో మండల సభ్యత్వ ప్రముఖ్ చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాల చారి ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల అభీష్టానికి అనుగుణంగా సమర్థవంతమైన పరిపాలన సాగిస్తుందని, మోడీజీ అధికారం చేపట్టిన నాటి నుంచి దేశంలో బాంబు బెదిరింపులు, ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని గుర్తు చేశారు. అన్ని రంగాలలో భారతదేశాన్ని అతి తక్కువ కాలంలో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి ప్రధానమంత్రి తీవ్రమైన కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో ప్రతి ఒక్కరూ చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, విజయ్ కుమార్, రవీందర్ రెడ్డి, అభిలాష్, మహేందర్, గాలి శివ కుమార్, అనిల్, సురేష్, రామకృష్ణ, చెరుకుపల్లి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తికి పదేళ్ల కఠిన కారగార శిక్ష

వనస్థలిపురం, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)



ప్రేమ పేరుతో బంధువైన మైనర్ బాలికపై లైంగిక దాడి, అపహరించి పెళ్లి చేసుకున్న కేసులో నిందితుడికి న్యాయస్థానం 10 ఏళ్ల కఠినకారాగార శిక్ష, రూ.15వేల జరిమానా విధించింది. బాధితురాలికి నష్టపరిహారంగా రూ.10,00,000 అందించింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో ఏపీలోని ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం కలికల్ కు చెందిన మండే అనిల్ పై పోక్సో కేసు నమోదయింది. ఇతడు వనస్థలిపురం శ్రీనివాసపురం కాలనీలో ఉండేవాడు. ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడిని మంగళవారం దోషిగా నిర్ధారించారు. అతడికి శిక్ష విధించారని పోలీసులు తెలిపారు.

## బలమైన అనుశక్తి దేశం చేయడంలో మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం పాత్ర చాలా గొప్పది

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

షాద్ నగర్, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)

సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాడంబరుడు, క్షిపణి పితామహుడు, భారత మాజీ ప్రథమ పౌరుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ముద్ర మరువలేనిదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణం వివేకానంద డిగ్రీ కళాశాలలో కలాంకు ఘనంగా నివాళులు అర్పించారు. వారితో పాటు వివేకానంద కళాశాలలో డైరెక్టర్ విజయ్ కుమార్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి



శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, సాధారణ కుటుంబంలో పుట్టి అత్యుతన్న పదవిని అలంకరించినా నిరాడంబరంగానే జీవితం గడిపారని అన్నారు. మనం ఉన్నత చదువులు చదువుకోవడానికి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పేదరికం అడ్డు రాదని చెప్పడానికి ఉదాహరణ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని వ్యాఖ్యానించారు. విద్యార్థులపై, యువతపై కలాంకు అపారమైన నమ్మకం ఉండేదని, ఆ మహనీయుడ్ని స్ఫూర్తిగా తీసుకుని నేటి యువతరం ఆ నమ్మకాన్ని నిలబెట్టాలని అన్నారు. భారతదేశాన్ని బలమైన అనుశక్తి దేశంగా తీర్చిదిద్దడంలో మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదిమందిని బైండోవర్ చేసిన నాగోల్ పోలీసులు

ఎల్బీనగర్, అక్టోబర్ 15 (జర్నలిస్టు డైరీ)

సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. పాత గొడవల నేపథ్యంలో నిత్యం స్థానికంగా గొడవలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇరు కుటుంబాలకు చెందిన పదిమందిపై పోలీసులు బైండోవర్ చేశారు. వివరాల ప్రకారం.. ఓల్డ్ నాగోల్ కు చెందిన రెండు కుటుంబాలు పాత గొడవల నేపథ్యంలో నిత్యం తగాదాలకు పాల్పడేవారు. ఈ నేపథ్యంలో ఈనెల 14 వ తేదీన ఇరు కుటుంబాలు గొడవకు దిగి పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో పోలీసులు ఇరు కుటుంబాల కూచేందిన 10 మందిపై బైండోవర్ నమోదు చేశారు. అందులో ఓల్డ్ నాగోల్ కు చెందిన బి మల్లేష్, బి సతీష్ యాదవ్, బీ మహేష్, బి సాయిలు యాదవ్, బి బాలకృష్ణ యాదవ్, ఎం శ్రీనివాస్ కురుమ, వై కృష్ణ, వై సురేష్, ఎం సాయి కుమార్, కే శివలపై బైండోవర్ చేసినట్లు పోలీసులు వివరించారు. ప్రజలకు ఇబ్బందులు తలపెట్టేలా ఎవరు ప్రవర్తించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సంక్షేమ అధికారిని కలిసిన ఆశ్రిత బృందం

నల్లగొండ అక్టోబర్ 15: (జర్నలిస్ట్ డైరీ)

జిల్లా సంక్షేమ అధికారిగా బాద్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణవేణి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అశ్రీత సంస్థ బృందం. జిల్లాలో అశ్రీత సంస్థ ద్వారా బాల్యవివాహాలు, బాలకార్మికులు, బాలల అక్రమ రవాణ, బాలలపై జరుగుతున్న సెక్సువల్ అబ్యూసెస్, అంశాలపైన సంస్థ చేస్తున్న కార్యక్రమాలు వివరించడం జరిగింది. సంస్థ చేస్తున్న కార్యక్రమాలకి డిపార్ట్మెంట్ సహకారం కావాలని కోరడం జరిగింది. అందుకు మేడం తప్పకుండ మా సహకారం ఉంటుందని చెప్పారు.





జిల్లాలో పని చేసే స్వచ్ఛంధ సంస్థలకు శాఖ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని, అదేవిదంగా జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన కొరకు ఎవరూ కూడ పని చేయటం లేదని అశ్రీత సంస్థ పని చేయటం అందుకు తప్పకుండ కలిసి పని చేద్దామని చెప్పారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన పై సంస్థ రూపొదించిన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో. ఆర్డినేటర్ యం శోభారాణి, కార్యకర్తలు ఝాన్సీ, ధనమ్మ, కవిత, చిన్న రాయుడు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చొరవ

**– ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు**




ఎల్బీనగర్, అక్టోబర్ 15 (జర్నలిస్టు డైరీ

ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం ఆర్ అండ్ బి శాఖ అధికారులతో రోడ్డు పనులు నిర్వహించే కంపెనీ అధికారులతో స్థానిక కాలనీ పెద్దలతో చర్చించారు. ప్రధానంగా ఎన్హెచ్65 రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలపై వారితో చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆయన ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ కుమార్, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారి చలపతి, హయత్ నగర్ కార్పొరేటర్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోణార్క్ ఎక్స్ప్రెస్ లో 10కేజీల గంజాయి పట్టివేత...



(జర్నలిస్ట్ డైరీ) -ఖమ్మం

మంగళవారం ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలు లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఈ తనిఖీల్లో సుమారు 10 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పోతుగంటి అశోక్, గుర్కా పార్వతులు**



(జర్నలిస్ట్ డైరీ) కడ్తాల్, అక్టోబర్ 15,

యువతకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవా లని కడ్తల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ పర్వతాలు అన్నారు. మండల పరిధిలోని చల్లంపల్లి పంచాయతీలోని వంపుగూడెంలో.న్యాక్, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి సహ కారంతో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని మంగళవారం నాడు వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక శాఖ ఆధ్వర్యంలో చేప డుతున్న శిక్షణ కార్యక్రమాలను భవన నిర్మాణ కార్మికులు వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈరోజు కి 13 రోజులు నుండి యువతి యువకులు శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సివిల్ ఇన్స్పెక్టర్ పుష్పాంజలి, ప్రభా కర్, గుర్క శివ , భావన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పు ఇచ్చిన,తీసుకున్న తగిన నిబంధనలు పాటించాలి

**లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య**




పెద్దమందడి అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)

పెద్దమందడి జగత్ పల్లి గ్రామంలో మంగళవారం వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు.లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ అవసరాలకు అప్పుగా తీసుకునేటప్పుడు ఇచ్చేటప్పుడు తగిన నిబంధనలు పాటించాలని అన్నారు. మోటార్ వెహికల్స్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

# సత్వరమే దొంగతనాలు అరికట్టండి

**– షాద్ నగర్ బిజెపి నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



షాద్ నగర్, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)

షాద్ నగర్ పట్టణంలో ప్రజలకు ఆర్థిక భద్రత కరువైందని, కేవలం సీసీ కెమెరాలు పనిచేయకపోతే దొంగతనాలను పసిగట్టడంలో పోలీసులు విఫలం చెందుతున్నారని షాద్ నగర్ బిజెపి నేత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో జరుగుతున్న చోరీలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ చిన్న చిన్న దొంగతనాలతో పాటు బైక్ చోరీలు, సెల్ ఫోన్ దొంగతనాలు, పిక్ పాకెట్ నేరాలు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో షాద్ నగర్ బస్టాండ్ లో వరుస చోరీలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని ఎంతోమంది బాధితులు తమ గోడును తనకు వెళ్ళబుచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ల చోరీలు అత్యధికంగా జరుగుతున్నాయని, ఆర్టీసీ బస్టాండ్ ఇంకా రైల్వే స్టేషన్ తదితర ప్రదీప్ ప్రాంతాలలో జేబు దొంగతనాలు తదితర చోరీలు వెలుగుచూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారం పట్టణ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ పిడి నాయుడుతో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. జనం రద్దీ ప్రాంతాలలో నిఘా నేత్రాలు పనిచేయడం లేదని చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయితే వరుస చోరీలపై ఆయనను సంప్రదించగా వాటిని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారని పేర్కొన్నారు. అయితే సీసీ కెమెరాలు పనిచేయకపోతే పోలీసు వ్యవస్థ ఉదాసీనతగా వ్యవహరించాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. నిఘా కెమెరాలు పనిచేసినా, పని చేయకపోయినా చోరీలను అరికట్టడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలను ఇతర దుకాణ సముదాయాల వద్ద సీసీ కెమెరాలు పనిచేయకపోతే పోలీసులు దానిపై అప్రమత్తం చేసి వారితో సమావేశాలు నిర్వహించి వారిని చైతన్యపరచాల్సిన అవసరం ఉంటుందన్నారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాంతాలలో సిసి కెమెరాలు విఫలమైనప్పుడు కనీసం యజమానులను, అధికారులను పిలిపించి వారికి కీలక సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పట్టణంలో ఎక్కడెక్కడ పబ్లిక్ ప్లేసులో నిఘా నేత్రాలు పనిచేయడం లేదు వెంటనే పోలీసు శాఖ గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నో పరిశ్రమల యజమానులు స్థానిక పోలీసు అధికారులకు గతంలో లక్షలాది రూపాయలు ఇచ్చినట్లు తమ వద్ద సమాచారం ఉందని, మరి ఆ డబ్బులతో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. గతంలో పనిచేసిన కొంతమంది అధికారులు సీసీ కెమెరాలు పేరిట భారీ స్కాంకు పాల్పడ్డారనే విమర్శలు బలంగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనేక పరిశ్రమల నుండి లక్షలాది రూపాయలు తీసుకున్న గతంలో పోలీసు అధికారులు అదేవిధంగా పౌరుల వద్ద ఇతర సంఘాల వద్ద చేసిన వసూళ్ల సంబంధించిన వ్యవహారంలో పారదర్శకత లోపించిందని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బాధితుల ఆవేదనను అర్థం చేసుకొని వీటిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బస్టాండ్ రైల్వే స్టేషన్ తదితర రద్దీ ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించాలని సూచించారు. ఇకపై పబ్లిక్ ప్లేసుల్లో పిక్ పాకెట్, సెల్ ఫోన్ల దొంగతనాలు బైక్ చోరీలు జరిగితే పోలీస్ స్టేషన్ ముందు బీజేపీ ఆధ్వర్యంలో బైఠాయిస్తామని విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# రాష్ట్ర వాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక బంద్ కు ఎస్ఎఫ్ఐ పూర్తి మద్దతు

**– ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కీలక ప్రకటన**



షాద్ నగర్, అక్టోబర్ 15 ( జర్నలిస్ట్ డైరీ)

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రైవేటు కాళాశాలలో చదువుతున్న విద్యార్థులు స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఒక పక్క విద్యాభ్యాసం పూర్తి చేస్కుకొని విద్యార్థులు సర్టిఫికెట్లు లేక పై చదువులు చదవలేక ఏం చేయాలో తెలియక ఆత్మహత్యలు చేస్కుంటున్న పరిస్థితి మనము చుస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు కూడా ఇదే పరిస్థితి ఉండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఒకే సారి విద్యార్థులకు స్కాలర్ షిప్స్, రీయంబర్స్ మెంట్ వేస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని విద్యార్థులకు కాలేజీ యాజమాన్యలతో మాట్లాడాలని, లేదంటే పెద్ద ఎత్తున విద్యార్థి నాయకులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత మూడు సంవత్సరాలనుండి ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు భవనాల కిరాయి కట్టలేక సెమిస్టరు పరీక్షలు నిర్వహించలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికే అనేక సెలవులు వచ్చి విద్యార్థులు చదువులలో వెనుకబడి ఉన్నారన్నారు. డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు ఏం చేయాలో తెలియక ఖాళీగా ఉన్న పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున ప్రభుత్వం వీలు అయినా అంత త్వరగా కాలేజీ యాజమాన్యాలతో మాట్లాడాలని డిమాండ్ చేశారు.

# ఎంబీబీఎస్ సీట్ సాధించిన పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం





**– సహకరించడానికి ముందుకు వచ్చిన ఎన్ఆర్ఐ పొట్టి శ్రీనివాసులు**

**– మొదటి విడతగా కేటీఆర్ చేతుల మీదగా రూ.40 వేల రూపాయలు అందజేత**

షాద్ నగర్, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)

కష్టపడి మెడిసిన్లో సీటు సాధించిన ఓ విద్యార్థిని చదువుకు ఆర్థికంగా ఆదుకోవడానికి షాద్ నగర్ నివాసి ముందుకు వచ్చాడు. మొదటి విడతగా రూ.40 వేలను మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందించి ఉదారతను చాటాడు. వివరాల ప్రకారం.. షాద్ నగర్ పట్టణానికి చెందిన భైరమోని రమేష్, మంజుల దంపతుల కుమార్తె భైరమోని మేఘన ఎంబీబీఎస్ సీట్ సాధించింది. భైరమోని రమేష్ పట్టణంలో ఒక చిన్న టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ పిల్లల్ని చదివించాడు. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ బచ్చలి నర్సింహ ద్వారా తెలుసుకున్న షాద్నగర్ కు చెందిన ఎన్ఆర్ఐ పొట్టి శ్రీనివాసులు స్పందించి మౌనిక చదువుకు అయ్యే పూర్తి ఖర్చు తానే భరిస్తానని తెలిపారు. అందులో భాగంగా మంగళవారం హైదరాబాద్ లో కేటీఆర్ చేతుల మీదగా మొదట గా రూ.40 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కష్టాన్ని ఆకలింపు చేసుకొని పైకి ఎదగాలన్న లక్ష్యంతో ఉన్న ఇలాంటి విద్యార్థులను కార్యకర్తలు గుర్తించి ఎక్కడి వారు అక్కడ ప్రోత్సాహం అందించాలని కోరారు. చదువుకునే రోజుల్లోనే చదువు విలువను పసిగట్టి ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు పట్టుదలతో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, 14 వ వార్డ్ కౌన్సిలర్ బచ్చలి నర్సింలు, ఎన్ఆర్ఐ పొట్టి శ్రీనివాసులు తల్లి పొట్టి అమృతమ్మలు పాల్గొన్నారు.

# ఓంకార్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి



(జర్నలిస్ట్ డైరీ)/ప్రతినిధి, కేసముద్రం: కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎం సి పి ఐ యు వ్యవస్థాపక నేత మాజీ శాసనసభ్యులు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మద్ది కాయల ఓంకార్ వర్ధంతి కార్యక్రమం 17- 10- 2024 న మచ్చాపూర్ లో ఓంకార్ 125 అడుగుల స్తూపం వద్ద ప్రారంభ సభ ఉంటుందని దీని విజయవంతం చేయాలని ఎం సి పి ఐ యు, ఏఐసీటియు ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఓంకార్ తన 14 సంవత్సరాల కాలంలోనే గ్రామంలో భూస్వాములు నాటి నైజాం పరిపాలనలో కాసిం రాజ్వి సేనలు కొనసాగిస్తున్న దోపిడీ వెట్టి చాకిరి బానిసత్వానికి,మహిళలపై సాగిస్తున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.ఆంధ్ర మహాసభలో చేరి గేరిల్లా శిక్షణ పొంది దళ సభ్యుడిగా,ఏరియా దళ కమాండర్ గా,నైజాం రజాకారు భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడమతిప్పని పోరాటం కొనసాగించారన్నారు.ఆ పోరాటంలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు.అదేవిధంగా బడుగు,బలహీన పీడిత ప్రజల గొంతుక అయినందుకు ప్రజలే ఓంకార్ ని అసెంబ్లీ టైగర్ అని సంబోధించారని ఆయన తెలిపారు.కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానాలకు,సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా,కార్పొరేట్ పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను కొనసాగిస్తున్న దోపిడి పాలకవర్గాల పాలనలో సమస్త హక్కులు కోల్పోతున్న శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గ దిశ గా రాజకీయ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారాన్ని కాంక్షిస్తూ అమరజీవి మద్ది కాయల ఓంకార్ 16 వ వర్ధంతి కార్యక్రమాన్ని 17 నుండి 31 వరకు ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం- అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై జరుపుతున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు నాయకులు ధరావత్ రమేష్,సీతారాములు, ఏఐసీటియు నాయకులు వేల్పుల వెంకన్న,ధరావత్ వీరన్న, కర్ణాకర్, పుల్లయ్య, వెంకన్న, ఈసు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజలు



ఆలేరు అక్టోబర్ 15: (జర్నలిస్ట్ డైరీ) ఆలేరు మండల కేంద్రంలోని ఆలేరు పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించినఎస్సై రజినీకర్ రెడ్డి మాట్లాడుతూ ఆ ఆలేరు మండల కేంద్రంలోని పరిసర గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపారు. పండుగ సందర్భంగా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు జమ్మి చెట్టు దగ్గర ప్రశాంతంగా పూజలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏ ఎస్ ఐ డి సత్యనారాయణ, కానిస్టేబుల్ చంద్రశేఖర్, ప్రవీణ్, సైదులు, యాకూబ్ పాషా, మల్లిక, రాజు, వాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలి



వెల్దండ, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఇటీవల అమర్చిన ట్రాన్స్ఫారానికి ఫినిషింగ్ లేకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ తీగలు తగిలి మానవ జీవితాలు, మూగ జీవాలు హరించిన సంఘటనలు సర్వసాధారణం కావడంతో, ప్రజలు ప్రమాదం గురించిన భయంతో ఉన్నారు. ఈ పరిణామంపై జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి తగిన ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని వెల్దండ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వెల్దండ పాఠశాలలో శుభ్రతపై ప్రజల ఆందోళన





వెల్దండ, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) నాగర్ కర్నూల్ జిల్లా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎన్నో సంక్షేమ నిధులు కేటాయించబడినా, పాఠశాల శుభ్రతపై ప్రాముఖ్యత లేకపోవడం ప్రజల ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు సరిగా పాఠశాలకు హాజరుకావడం లేదని, ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ శుభ్రత విషయంలో చురుకుగా వ్యవహరించడం లేదని అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితిపై జిల్లా కలెక్టర్, విద్యా మండలి అధికారులు తక్షణం స్పందించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసతులు మెరుగుపరచాలని వెల్దండ మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**-సిఐ కన్నపరాజు**



ఎటపాక: అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) మండల పరిధిలోని గుండాల గ్రామంలోని ఇసుక రిచ్ నుండి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎటపాక సిఐ కన్నప రాజు,ఎస్సై పార్థసారథి హెచ్చరించారు.మంగళవారం గుండాల ఇసుక రిచ్ ను సిఐ కన్నప రాజు,ఎస్సై పార్థసారథి సిబ్బంది తో ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఎంతటివారైనా ఇసుక అక్రమంగా రవాణా కు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము అని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నారని ఇసుక కావాల్సిన లబ్ధిదారులు ఆన్ లైన్ లో నమోదు చేసుకొని ఇసుక రవాణా చేసుకో వచ్చు అని అన్నారు.ఈ తనిఖీల్లో .ఆర్ ఐ బాపిరాజు రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి ప్రదాతకు ఆత్మీయంగా దసరా శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15,(జర్నలిస్ట్ డైరీ) కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని, ప్రజలందరికీ జీవితాల్లో కూడా చీకటి రోజులు తొలగి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.

# నిజాయితీతో ప్రజలకు సేవాలందించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





(జర్నలిస్ట్ డైరీ) ప్రతినిధి/ వరంగల్ పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీతో సేవాలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బందికి సూచించారు.వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం దామెర పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో వున్న తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు,ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని,ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, నిజాయితీతో పనిచేస్తూ ప్రజలకు సేవలందించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తు సమాచారాన్ని సేకరించడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలన్నారు.కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ,వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ కుమార్ , ఎస్.ఐ, అశోక్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితుడికి అప్పగింత



వనపర్తి అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) సెల్ ఫోన్ పోయిన చూరికి గురైన ఆందోళన చెందవద్దని CEIR ద్వారా తిరిగి పొందవచ్చని వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఇటీవల చోరీకి గురైన సెల్ ఫోన్ ను కడుకుంట్ల కు చెందిన వెంకటేష్ కు అందజేశారు. చోరీకి, పోయిన సెల్ ఫోన్ల ను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.




# గేమ్‌ఛేంజర్‌కు పోటీగా తండేల్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న ప్రాజెక్ట్ తండేల్ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని చందూ మొండేటి డైరెక్ట్ చేస్తున్నాడు. సాయిపల్లవి  ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు చాలా రోజుల క్రితమే ప్రకటించగా.. తండేల్ విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయంటూ మరో వార్త తెరపైకి వచ్చింది. తాజాగా తండేల్ సంక్రాంతి బరిలో నిలువబోతుందన్న అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న గేమ్ ఛేంజర్ 2025 జనవరి 10న విడుదల కానుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద గేమ్ ఛేంజర్‌తో పోటీ పడటం ఖాయమైపోయినట్టే. మరి తండేల్ రిలీజ్‌పై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. తండేల్‌లో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయి సత్య పాత్రలో నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడం విశేషం. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు.

# శ్రీలీల పాత్రలో మమితా?. ఏ సినిమాలో అంటే?



తమిళ అగ్ర హీరో విజయ్ తన చివరి చిత్రాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఓ ఆసక్తికరమైన వార్త వినిపిస్తున్నది. బాలకృష్ణ 'భగవంత్ కేసరి' రీమేక్‌గా ఈ సినిమా రూపొందనున్నదని చెన్నై సమాచారం. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో మమితా బైజు ప్రధాన భూమిక పోషిస్తున్నది. తెలుగులో శ్రీలీల చేసిన పాత్రనే తమిళంలో మమితా బైజు పోషిస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వినిపిస్తున్న వార్తలు కూడా దానికి బలాన్నిస్తున్నాయి. బాలయ్య సినిమాలో శ్రీలీల తన నటనతో ఆకట్టుకున్నది. యాక్షన్ సీన్స్‌లోనూ అదరగొట్టేసింది. మరి మమితా ఆ స్థాయిలో ఆకట్టుకుంటుందా? అనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. మరి విజయ్, పూజా, మమితా కాంబో ఆడియన్స్‌కి ఎలాంటి ట్రీట్ అందిస్తుందో చూడాలి. ..

# ఏడుపు అంటే చాలా ఇష్టం..

**అందంకోసం ఏడుస్తానంటున్న స్టార్ హీరోయిన్**

చాలా మంది హీరోయిన్స్ అందంగా కనిపించడం కోసం.. ఏవేవో  చేస్తూ ఉంటారు. గ్లామర్ కాపాడుకోవడం కోసం ఎన్నో రకరాల క్రీమ్స్, సోప్స్, సీరమ్స్ లాంటివి వాడుతూ ఉంటారు. మరికొంతమంది అందం కోసం లక్షలు ఖర్చు చేస్తూ ఉంటారు. సర్జరీలు కూడా చేయించుకుంటుంటారు. కానీ చాలా డిఫరెంట్. అందం కోసం ఏడుస్తుందట ఈ అమ్మడు. అంతే కాదు తాను ఏడిస్తేనే ఎక్కువ అందంగా ఉంటాను అంటుంది. అది విని అందరూ షాక్ అవుతున్నారు. కొంతమంది ఏడిస్తే బాగుంటారు. కానీ ఈ అమ్మడు అందం కోసం ఏడుస్తా అని అంటుంది.  అందంలోనూ నటనలోనూ ఈ చిన్నది. పాన్ ఇండియా సినిమాల్లో నటించి అభిమానులను సొంతం చేసుకుంది.   ఓ మై వసుధారా..! వారెవ్వా అనిపిస్తున్న గుప్పెడంత మనసు భామ తెలుగులో ఈ ముద్దుగుమ్మ చేసింది ఒకే క్క సినిమా  కానీ ఈ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. కానీ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ లో వరుస సినిమాలతో ఫుల్ బిజీగా మారింది. అదే సమయంలో ఈ అమ్మడు తెలుగులో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో హీరోయిన్ గా తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది.ఆ తర్వాత అనన్య టాలీవుడ్ లో తిరిగి సినిమా చేయలేదు. బాలీవుడ్ పైనే ఈ అమ్మడు ఎక్కువ ద్రుష్టి పెట్టింది. తాజాగా ఈ ముద్దుగుమ్మ మాట్లాడుతూ.. తన గ్లామర్ సీక్రెట్ బయట పెట్టింది. తన అందానికి కారణం ఏడుపు అని చెప్పింది ఈ భామ. తాజాగా అనన్య మాట్లాడుతూ.. తనకు ఏడుపు అంటే చాలా ఇష్టం అని తెలిపింది. కన్నీళ్లతో నిండిన కళ్ళు తనకు నేచురల్ అందాన్ని, తన ముఖంలో మెరుపుని ఇస్తాయి అని చెప్పుకొచ్చింది.





# సొగసైన లెహంగాలో స్టన్ చేస్తోన్న శ్రద్ధా కపూర్..

బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ పాన్ ఇండియా లెవల్లో మంచి ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. హిందీలో టాప్ హీరోయిన్ అయినప్పటికీ ఇటు తెలుగులోనూ అభిమానులు ఉన్నారు. ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది హీరోయిన్ శ్రద్ధా కపూర్.ఇటీవలే స్త్రీ 2 సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది శ్రద్ధా కపూర్. ఈ క్రమంలోనే తాజాగా తన ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. భారీ అలంకారాలతో బ్లష్ పింక్ కలర్ లెహంగా ధరించింది.పింక్ కలర్ లెహంగా.. జుట్టును వదిలేసి.. కలువ కళ్లకు కాటుక ధరించి ఎంతో అందంగా కనిపిస్తుంది శ్రద్ధా కపూర్. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఇదిలా ఉంటే.. శ్రద్ధా కపూర్ నటించిన స్త్రీ 2 చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డ్స్ సృష్టిస్తుంది. ఈ సినిమాతో ఇంతటి ఘనవిజయం సాధించిన తొలి మహిళా కథానాయికగా నిలిచింది.శ్రద్ధాకు ఇన్ స్టాలో 93.6 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. ఈ బ్యూటీ చేసే ప్రతి చిన్న పోస్ట్ సోషల్ మీడియాలో క్షణాల్లో వైరలవుతుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s. SRI DIVYA PRINTERS, Plot No.33 & 34, 2nd Floor, Vasthu Colony, LB. Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10, Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana -500035. Chief Editor: V.N.RAJU RNI. No. TELTEL/2015/62524. Cell: 8499094183 / 9966443465.